


క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 16-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మామిడికుంట చెరువు ఇన్‌లెట్ నాలా ఎక్కడ?

## పైపుల పనులతో సహజ నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోందా?

## అధికారుల విచారణకు బ్రీజేపీ డిమాండ్





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** చెరువులు, నాలాలు నగరానికి సహజ నీటి వనరులు. వర్షపు నీరు చెరువుల్లోకి చేరేందుకు నాలాలు కీలక పాత్ర పోషిస్తాయి. అలాంటి నీటి ప్రవాహ మార్గాల పరిరక్షణలో నిర్లక్ష్యం జరిగితే భవిష్యత్తులో పర్యావరణ సమస్యలతో పాటు వర్షాకాలంలోనూ ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. గగన్‌పహాడ్ ప్రాంతంలోని మామిడికుంట చెరువు ప్రధాన ఇన్‌లెట్ నాలా విషయంలో ప్రస్తుతం ఇలాంటి అనుమానాలే వ్యక్తమవుతున్నాయి. మామిడికుంట చెరువులోకి వర్షపు నీరు చేరేందుకు ప్రధాన మార్గంగా స్థానికులు పేర్కొంటున్న నాలా ప్రస్తుతం స్పష్టంగా కనిపించడం లేదని బీజేపీ మైలార్‌దేవ్‌పల్లి

మిగతా 2లో



# పచ్చదనంపై మళ్లీ వేటు!

2లో

- కేబీఆర్ పారు చుట్టూ ఇప్పటికే వృక్షాల తొలగింపు
- అలైన్‌మెంట్ మార్పు పేరిట తాజాగా గ్రీనరీపై నజర్
- ముగ్ధ జంక్షన్ -పంజాగుట్ట సెంట్రల్ మీడియన్‌లో చెట్లు, మొక్కలు మటాష్
- ప్రాజెక్టు పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్ కర్ణన్

# ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

ఘట్‌కేసర్: ఫిర్యాదుల పరిష్కారంలో అవకతవకలు, అవినీతి ఆరోపణలు, భూ వివాదాల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో జరిపిన విచారణ రుజువు కావడంతో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామిపై సస్పెన్షన్ వేటు పడింది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా గతేడాది ఆగస్టులో బాధ్యతలు చేపట్టిన బాలస్వామి ఫిర్యాదుల పరిష్కారంలో అవకతవకలు, భూ వివాదాల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మాదారం, అంకుషాపూర్, ఘట్‌కేసర్‌కు చెందిన పలువురు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించారు. బాధితుల వాదనలను పూర్తి స్థాయిలో పరిశీలించకుండా మరో వర్గం ఫిర్యాదుల ఆధారంగా తమపై కేసులు నమోదు చేశారనే ప్రధాన ఆరోపణలు ఇన్‌స్పెక్టర్ బాలస్వామి వ్యవహారశైలిపై విమర్శలకు కారణమయ్యాయి. ఇన్‌స్పెక్టర్ వ్యవహారశైలిపై అసంతృప్తితో ఉన్న 10 మందికి పైగా ఏసీపీ నుంచి సీపీ వరకు ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది.

# యువత ఐకమత్యానికి క్రీడలే వేదిక..!!

- సూరారంలో ఎస్ఎల్‌పీ-2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి
- యువతకు అండగా ఉంటాం: హస్తం నాయకులు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో ఐకమత్యం, క్రమశిక్షణ, స్నేహభావాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సూరారం గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఎల్‌పీ-2 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు.

### యువత ప్రోత్సాహమే లక్ష్యం

గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు క్రీడల్లో తగిన అవకాశాలు కల్పించడంతో పాటు వారిలోని ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత ఐకమత్యంతో ముందుకు సాగుతూ, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ క్రీడల్లో రాణించాలని సర్పంచ్ మేకల శంకరమ్మ ఆకాంక్షించారు.

### యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ



సహకారాలతో యువతను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. సూరారం గ్రామ యువతకు కాంగ్రెస్ పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ యువత క్రీడల్లో మరింతగా రాణించేందుకు ఇటువంటి టోర్నమెంట్లు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల శంకరమ్మ, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మడక ప్రతాప్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ఓడేటి లక్ష్మారెడ్డి , వార్డు సభ్యులు నాగుల అశోక్ రెడ్డి, చల్ల మహేష్ రెడ్డి, మరియూ గొడిశెల మణి, ఓడేటి రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రికెట్ క్రీడాకారులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# చలికాలంలోనూ ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

○ జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** చలికాలం ప్రారంభమైనప్పటికీ పగటిపూట ఎండ తీవ్రత వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని ఖమ్మం జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు సూచించారు. ఉదయం సాయంత్రం చల్లని వాతావరణం ఉన్నప్పటికీ మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున వాతావరణ పరిస్థితులను బట్టి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎండ తీవ్రతతో కలిగే ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా ఎండలో ఎక్కువసేపు పనిచేయడం లేదా తిరగడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గడం అధిక దాహం నీరసం తలనొప్పి తల తిరగడం కండరాల నొప్పులు వంటి సమస్యలు తలెత్తవచ్చని తెలిపారు. తీవ్రమైన సందర్భాల్లో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు గర్భిణులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు

రోజంతా తగినంత నీరు తాగాలి. దాహం వేయకపోయినా కొద్దికొద్దిగా నీరు తాగుతూ ఉండాలి.మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు అత్యవసరం కాని బయట పనులను తగ్గించుకోవాలి- బయటకు వెళ్లేటప్పుడు గొడుగు టోపీ ఉపయోగించాలి. వీలైనంత వరకు తేలికపాటి వదులుగా ఉండే లేత రంగు దుస్తులు ధరించాలి, ఎక్కువసేపు ఎండలో పనిచేసేవారు తరచుగా నీడలో విశ్రాంతి తీసుకోవాలి,శరీరంలో నీటి లోపం



ఏర్పడం వల్ల సోడియం లెవెల్స్ పడిపోయి పోవడం జరుగుతుంది. కావున మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలని తగిన ద్రవ పదార్థాలు తీసుకోవాలిని అవసరమైన సందర్భాల్లో వైద్యుల సూచనల మేరకు ఓఆర్ఎస్ ద్రావణం ఉపయోగించాలిని చిన్నపిల్లలు వృద్ధులను ఎక్కువసేపు ఎండలో ఉంచకూడదు. నిలిపి ఉంచిన వాహనాల్లో పిల్లలను ఒంటరిగా వదిలి కూడదు అని తల తిరగడం అధిక నీరసం వికారం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని నీడ ఉన్న ప్రదేశానికి వెళ్లి విశ్రాంతి తీసుకోవాలి అని పేర్కొన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే తక్షణ వైద్య సహాయం పొందాలి అని శరీర ఉష్ణోగ్రత బాగా పెరగడం గందరగోళం స్పృహ కోల్పోవడం మూర్ఛ వంటి లక్షణాలు వడదెబ్బకు సంకేతాలు కావచ్చని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం పొందాలి అని బాధితుడిని చల్లని ప్రదేశానికి తరలించి శరీరాన్ని చల్లబరిచే చర్యలు చేపట్టాలి. స్పృహ లేని వ్యక్తికి నోటిద్వారా నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకూడదు అని,ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఏవైనా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. రామారావు సూచించారు.

# పచ్చదనంపై మళ్లీ వేటు!

గ్రేటర్ హైదరాబాద్‌కు ఊపిరితిత్తుల్లాంటి కాసు బ్రహ్మానందరెడ్డి (కేబీఆర్) జాతీయ పారు చుట్టూ మళ్లీ అభివృద్ధి పేరిట పర్యావరణ విధ్వంసం సృష్టించిన అధికారులు ...ప్రాజెక్టు అలైన్‌మెంట్ మార్పు పేరిట మరో కారిడార్‌లో పచ్చదనంపై వేటు వేసేందుకు సిద్ధమయ్యారు. ముగ్ధ జంక్షన్ నుంచి పంజాగుట్ట ఎన్ఎఫ్‌సీఎల్ కారిడార్ వరకు చేపట్టనున్న స్టీల్ బ్రిడ్జి పనుల నేపథ్యంలో 4.3 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్‌లో దశాబ్దాలుగా కళకళలాడుతున్న పచ్చదనం.. పెద్ద ఎత్తున చెట్లు నేలకూలే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటికే కేబీఆర్ పారు చుట్టూ చేపట్టిన హెచ్‌సిటీ పనుల వల్ల స్థానికంగా పర్యావరణం తీవ్రంగా నష్టపోయినట్లు పర్యావరణవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో ఇప్పుడు కారిడార్ ప్యాకేజీ-2 స్టీల్ బ్రిడ్జి నిర్మాణం మరింత తీవ్రమైన నష్టాన్ని మిగల్చనుంది.

# మామిడికుంట చెరువు ఇన్‌లెట్ నాలా ఎక్కడ?

డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నాలా ప్రాంతంలో పైపుల పనులు కొనసాగుతున్నట్లు కనిపిస్తుండటంతో అసలు నాలా ఎక్కడుంది? చెరువులోకి నీరు చేరే సహజ మార్గాన్ని యథాతథంగా ఉంచుతున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

### పైపుల పనులపై స్పష్టత ఏది?

నాలా ప్రాంతంలో నీరు నిలిచివుండటం, మట్టి కుప్పలు, నిర్మాణ వ్యర్థాలు కనిపిస్తున్నాయని వినయ్ రెడ్డి తెలిపారు. అయితే, ఈ పరిస్థితులు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయా? చేపడుతున్న పైపుల పనులకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? పనుల రూపకల్పనలో చెరువు ఇన్‌లెట్ మార్గానికి తగిన ప్రాధాన్యం ఇచ్చారా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించకుండా ఎలాంటి నిర్ధారణకు రావడం సరికాదని, ఇంజినీరింగ్, రెవెన్యూ, చెరువుల పరిరక్షణ విభాగాల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని ఆయన కోరారు. నాలా అసలు హద్దులను గుర్తించి, చెరువులోకి నీరు చేరే మార్గం ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ఉందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు.

### నాలా హద్దులను గుర్తించాలి...

మామిడికుంట చెరువు ఇన్‌లెట్ నాలాకు సంబంధించిన హద్దులను తక్షణమే సర్వే చేయాలని బీజేపీ నాయకుడు కోరారు. ప్రస్తుతం జరుగుతున్న పైపుల పనులకు సంబంధించిన అనుమతులు, డిజైన్, పనుల వివరాలను బహిర్గతం చేయాలని సూచించారు. సహజ నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడినట్లు సాంకేతిక పరిశీలనలో తేలితే, అందుకు కారణమైన అడ్డంకులను తొలగించి నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలని అన్నారు. అలాగే, నాలా ప్రాంతంలో పేరుకుపోయిన మట్టి, నిర్మాణ వ్యర్థాలు నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నట్లయితే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో నాలా ఆక్రమణలకు గురికాకుండా, చెరువు ఇన్‌లెట్ మార్గం దెబ్బతినకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

### అధికారుల స్పందనపై ఎదురుచూపులు...

ఈ అంశంపై స్పందించిన సురెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ, మామిడికుంట చెరువు ప్రజల సహజ సంపద అని, దాని పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావివ్వరాదని అన్నారు. "చెరువులోకి నీరు చేరే ప్రధాన నాలా కనిపించని పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అక్కడ జరుగుతున్న పైపుల పనులకు ఎలాంటి అనుమతులు ఉన్నాయి? సహజ నీటి ప్రవాహ మార్గం సురక్షితంగా ఉందా? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలి. ప్రజలకు వాస్తవాలు వెల్లడించి, చెరువు, నాలా పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. మొత్తంగా, మామిడికుంట చెరువు ప్రధాన ఇన్‌లెట్ నాలా విషయంలో నెలకొన్న అనుమానాలకు తెరదించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. నాలా హద్దుల సర్వే, పైపుల పనుల పరిశీలన, నీటి ప్రవాహ మార్గం స్థితిగతులపై అధికారిక నివేదిక వెలువడితేనే అసలు పరిస్థితి స్పష్టమవుతుంది. అధికారులు ఈ అంశంపై ఎప్పుడు స్పందిస్తారు క్షేత్రస్థాయి పరిశీలన ఎప్పుడు చేపడతారు అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



# శంకర్‌పల్లి వివేకానంద కాలనీలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**నాలుగో రోజు మీనాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి పట్టణంలోని వివేకానంద కాలనీలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కాలనీవాసులందరూ ఐకమత్యంతో ఉత్సవాల్లో పాల్గొంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు మీనాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను మాజీ పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డితో పాటు కాలనీవాసులు వీరారెడ్డి, రమేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుధీర్, శేఖర్, సంజీవరెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసుల సహకారంతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

# దనమ్మ మృతికి దైద రవీందర్ నివాళులు

**దహన సంస్కారాలకు రూ.5 వేల ఆర్థిక సహాయం**



**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దికొండ దనమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పూలమాల వేసి, కాంగ్రెస్ జెండా కప్పి నివాళు లర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, నకిరేకల్ మండల మేరు సంఘం అధ్యక్షుడు ఎద్దు వెంకన్న, వాడపల్లి రమేష్, ఎద్దు రవీందర్, వాడపల్లి సంపత్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనిల్ కుమార్ యాదవ్...



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, పీ ఏ సీ చైర్మన్ అరెకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ఆయన స్వగృహంలో ప్రత్యేకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ప్రజా నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతూ మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్ఎస్ యు ఐ విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు శ్యామ్, డివిజన్ కార్యదర్శి అజాం, ఇమ్రాన్, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న

**నీలకంఠం లింగస్వామి విజయ దంపతులు**

**అమ్మవారికి ముక్కుపుడక సమర్పణ, లలిత త్రిపుర సుందరి దేవిగా అలంకరణలో ఘనంగా పూజలు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీ తిరుమల స్వామి యువజన సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి / శ్రీ దుర్గామాతకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరవ వార్డు నెంబర్ నీలకంఠం లింగస్వామి విజయ దంపతులు మొదటి రోజు అమ్మవారికి ముక్కుపుడక సమర్పించి నేడు అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలతో అభిషేకం చేసి, మహా హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోర రామరాజు నూతి తిరుమలేష్ మోర నరేష్ ఏదుళ్ళ శ్రీనివాస్ రెడ్డి యాట లింగస్వామి యాట వేణు నూతి వెంకటేష్ మోర సురేష్ గోపగోని హరీష్ గోపగోని కార్తీక్ మరియు భవాని మాలధారులు గ్రామ భక్తులు, మహిళా సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవారి దయతో గ్రామం సుభిక్షంగా, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ప్రసాద వితరణ కూడా చేశారు.



# శిల్పారామంలో బతుకమ్మ వేడుకలు, ఆది బజార్ సందడి..

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** శిల్పారామం మాదాపూర్ లో బతుకమ్మ పండుగ సందర్భంగా శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి, సాయంత్రం సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆట ఆడుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఒడిస్సీ నృత్య ప్రదర్శనలో శ్రీమతి భీతిక మిస్త్రీ బృందానికి చెందిన కళాకారులు ప్రతీక్ష, సుమతి, కృతిలు మంగళ చరణ్, దుర్గా స్తుతి, మోక్ష అంశాలను ప్రదర్శించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఉత్తిష్ఠ ఎన్సెంబుల్ కళాకారులు శ్రియ, శ్రావ్య, పార్థవి, తపతి, సహిష్ణులు గజానన కౌతం, రామాయణ శబ్దం, భైరవి, లక్ష్మీ ప్రవేశం, కులుకగా నడవరో, అమ్మ ఆనందదాయిని అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ఆది బజార్ ట్రైబల్ మేళాలో తెలంగాణ బంజారా జ్యువెలరీ, రాజస్థాన్ బెడ్‌షీట్స్, చున్నీలు, లడఖ్ సిల్క్ పష్మీనా శాలువాలు, స్టోల్స్, అంగోరా ఉన్ని ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.



# యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ లక్ష్యం

**హైటెక్స్‌లో శ్రీ ఇన్‌ఫ్రా, సన్‌స్కోప్ గ్రూప్ స్టాల్ ఆకర్షణ...**

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్ ప్రధాన ఉద్దేశమని సమాఖ్య స్పాన్సర్‌షిప్ సంస్థ శ్రీ ఇన్‌ఫ్రా ఎండీ శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహిస్తున్న సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్‌లో ఏర్పాటు చేసిన శ్రీ ఇన్‌ఫ్రా, సన్‌స్కోప్ గ్రూప్ స్టాల్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. ఇళ్లకు సివిల్ కన్‌స్ట్రక్షన్, ఇంటీరియర్ డిజైన్స్, పాత ఇళ్ల పునరుద్ధరణ, వాటర్‌ప్రూఫింగ్ సేవలు అందిస్తున్న శ్రీ ఇన్‌ఫ్రా.. సన్‌స్కోప్ గ్రూప్‌తో భాగస్వామ్య ఒప్పందం ద్వారా సోలార్ విద్యుత్ రంగంలోకి అడుగుపెట్టినట్లు శ్రీనివాసరావు వెల్లడించారు. వర్టికల్ గ్లాస్ బిల్డింగ్‌లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి ఇంటికి సోలార్ ప్లాంట్లను అందుబాటులోకి తీసుకురావడం తమ లక్ష్యమన్నారు. దేశంలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోందని, ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని సన్‌స్కోప్ గ్రూప్ సీఈఓ సంజీవ్ కుమార్ తెలిపారు. ప్రకృతి ప్రసాదించిన వనరులను వినియోగించుకుంటూ సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లోనే సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీ ఇన్‌ఫ్రా భాగస్వామ్యంతో దక్షిణాది రాష్ట్రాల్లో తమ సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సంజీవ్ కుమార్ వెల్లడించారు.



# శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా లయన్ సముద్రాల ధనంజయ ఎన్నిక

**శరీర అవయవ దానాలు చేయండి..**

**మరణించినా జీవించండి అనే నినాదంతో అవగాహన కల్పిస్తున్న లయన్ సముద్రాల ధనంజయ..**




**దేవరకొండ టౌన్ అక్టోబర్ 15 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** అఖిలభారత శరీర అవయవ దాతల సంఘం సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాదులో గురువారం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ నూతనంగా పలువురిని నియమించారు ఈ సందర్భంగా దేవరకొండ పట్టణానికి చెందిన లయన్ సముద్రాల ధనంజయను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకం చేశారు. ఈ సందర్భంగా లయన్ సముద్రాల ధనంజయకు నియామక పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్ సముద్రాల ధనంజయ మాట్లాడుతూ.. మరణించినా జీవించండి అనే నినాదంతో దేశవ్యాప్తంగా శరీర దానం అవయవదానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు .అఖిల భారత శరీర అవయదానాల సంఘం స్థాపించి దేశ వ్యాప్తంగా ఈ మానవీయ ఉద్యమాన్ని నిర్మించామని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతన కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెంటర్ డాక్టర్ ఎస్ .విజయ్ కుమార్, చైర్ పర్సన్ డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి, మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్ ఆనంద్ స్వరూప్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

**దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి**

**మాజీ ఎంపీ పోతుగంటి రాములు**





**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** సమాజంలోని ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలుగుతూ, దైవచింతనతో జీవనం సాగించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ మాజీ సభ్యుడు, మాజీ మంత్రి పోతుగంటి రాములు అన్నారు. దసరా నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు దుర్గామాతను భక్తిశ్రద్ధలతో పూజించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో పోతుగంటి రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వాసవి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. దైవచింతన మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుందని, శక్తి స్వరూపిణి అమ్మవారి దర్శనం ఆనందదాయకమని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఆకుతోట రాజశేఖర్, కార్యదర్శి ముష్టిపల్లి స్వామితో పాటు కొల్లాపూర్ నుంచి వచ్చిన 20 మంది భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు చైర్మన్ జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ.. ఐకమత్యమే బలమని, అందరూ ఐక్యంగా మెలగాలని పిలుపునిచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. అమ్మవారికి ప్రత్యేకంగా మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమం, కుమార్చనలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్మిచర్ల గోపాల్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సుమారు 3,000 మందికి భోజన ప్రసాదం పంపిణీ చేసినట్లు వెల్లడించారు. తొమ్మిది రోజులపాటు ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శులు నారాయణరాజు, పానుగంటి నవీన్, కోశాధికారులు గుబ్బ కిషన్, వాసా మనీష్, మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ మహాసభ అధ్యక్షుడు వాసా శేఖర్, చిగుళ్లపల్లె శ్రీధర్, గంప శీను, సంబు ముత్యాలు, అప్పాయిపల్లి శ్రీను, గుగ్గిల శంకర్, పాలుట్ల జంగయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు గోవింద మౌనిక, కల్మిచర్ల స్వాతి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# తాగునీరు రోడ్డుపాలు.. అధికారుల నిర్లక్ష్యం!

**భరత్‌నగర్‌లో పైపులైన్ లీకేజీతో నీటి వృథా**

**మరమ్మతులు చేపట్టాలని స్థానికుల డిమాండ్**

**అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 15:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ పరిధిలోని భరత్‌నగర్‌లో తాగునీరు వృథాగా రోడ్లపై ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత్ పెట్రోల్ బంక్ పక్కన పైపులైన్ లీకేజీ కారణంగా విలువైన తాగునీరు వృథాగా పోతోంది. ప్రజల నుంచి నీటి బిల్లులు వసూలు చేస్తున్న అధికారులు, మరోవైపు తాగునీరు వృథాగా పోతున్నా ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వాటర్ బోర్డు ఏఈ పూర్ణేశ్వరి పరిధిలో ఈ సమస్య నెలకొన్నప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పైపులైన్ లీకేజీని అరికట్టి, తాగునీటి వృథాను నివారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





# పీజేఆర్ స్టేడియంలో క్రీడాకారులకు కనీస వసతులు కల్పించాలి

**మూగల రఘునందన్ రెడ్డి...**

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, స్థానిక జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్, డిప్యూటీ కమిషనర్, సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ సమన్వయకర్త రఘునందన్ రెడ్డి స్థానిక యువజన, సీనియర్ కాంగ్రెస్ నేతలతో కలిసి కమిషనర్‌కు స్వాగతం పలికారు. స్టేడియంలో వాకర్స్ మరియు క్రీడాకారులకు ఇబ్బందిగా ఉన్న కనీస మౌలిక వసతులు వెంటనే కల్పించాలని విజ్ఞప్తి చేశారు. క్రీడలపై ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. స్టేడియం అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాజన్, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్, రాష్ట్ర సోషల్ మీడియా సమన్వయకర్త శ్రీహరి, సాయి కిషోర్ ముదిరాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి అంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజా రాజేశ్వర నగర్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు..

**క్రైమ్ మిర్రర్ కొండాపూర్:** దసరా నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్‌లోని రాజా రాజేశ్వర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హమీద్ పటేల్ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.






## ఎమ్మెల్యే అరేకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హమీద్ పటేల్....

**క్రైమ్ మిర్రర్ కొండాపూర్:** పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ అరేకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా, కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హమీద్ పటేల్ ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఆయన చేస్తున్న సేవలు మరింత విజయవంతంగా కొనసాగాలని కోరుకున్నారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా కనకదుర్గమ్మ

**- మహిళల కుంకుమార్చనలు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో నవరాత్రి దసరా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుచున్నాయి. దీనిలో భాగంగా 5వ రోజు గురువారం అమ్మవారు శ్రీలలిత సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. దద్దోజనం, క్షీరాన్నం ను ప్రసాదముగా అమ్మవారికి సమర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేసి కుంకుమ పూజలు చేశారు. అష్టోత్తర శతనామావళి పఠించారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ నేతృత్వంలో అర్చకులు వాసుదేవ శర్మ పూజలు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్ హాజరయ్యారు. దేవస్థానం కమిటీ డైరెక్టర్లు వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకంత నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, బెలిద సత్యనారాయణ, ఏళ్ల మాధవి బయ్యన్న, కమ్మర దేవి రవి, ఆలయ అధికారి ఏనుగు నరసింహారెడ్డి పాల్గొన్నారు. అర్చక బృందం.. గోవింద్ మిశ్రా, సత్యం మిశ్రా, దుర్గేష్ శుక్ల, శుభం మిశ్రా, పవన్ శర్మ లు కూడా పూజాదికాలలో పాల్గొన్నారు. మహిళా భక్తులు, సేవకులు రేగొండ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.



# నిధుల కేటాయింపులో హిందూ పండుగలపై వివక్ష తగదు.

**ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకోవాలి.**

**బిజెపి నాయకులు నలువాల తిరుపతి,మర్రిపెల్లి సత్యమ్..**

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలోని హిందువులు జరుపుకునే అతిపెద్ద ప్రధానమైన పండుగ సద్దుల బతుకమ్మ,దసరా అని అక్టోబర్ 10 నుండి 20 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హిందువులు వేడుకలు జరుపుకునే ఇంత పెద్ద పండుగకు ప్రభుత్వం కేవలం 10 కోట్ల నిధులు కేటాయించి చేతులు దులుపుకోవడం దుర్మార్గమైన చర్య అని హిందువుల పట్ల హిందువుల పండుగల పట్ల ప్రభుత్వానికి ఇంత వివక్ష తగదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర జనాభాలో 16 శాతం ఉన్న ముస్లింల పండుగ రంజాన్ కు 33 కోట్ల నిధులు రెండు శాతం ఉన్న క్రైస్తవుల పండుగ క్రిస్మస్ కు 33 కోట్ల నిధులు కేటాయించిందని 82 శాతం ఉన్న హిందువుల పండుగ బతుకమ్మ,దసరాకు కేవలం 10 కోట్లు కేటాయించి చేతులు దులుపుకొని ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని అన్నారు. తెలంగాణలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర రాజధాని ట్యాంకుబండ్ పై అంగరంగ వైభవంగా జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలకు అరకొరగా కేటాయించిన 10 కోట్ల రూపాయలు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏటా జరిగే దసరా మైసూరు ఉత్సవాలకు అక్కడి ప్రభుత్వం 30 కోట్ల నిధులు కేటాయిస్తే తెలంగాణ ప్రభుత్వం నిధుల కేటాయింపు విషయంలో అధ్వానంగా ఉందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగననలో తెలంగాణలో క్రైస్తవ కుటుంబాలు ఒక్కటి కూడా లేవని తెలంగాణ




ప్రభుత్వం చేపట్టిన కులగనన లెక్కలు చెబుతున్నాయని అలాంటప్పుడు 33 కోట్ల నిధులు క్రిస్మస్ పండుగకి ఎందుకు కేటాయించినట్లని దీనికి ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాలన్నారు. 18% ఉన్న ప్రజలకు 66 కోట్లు కేటాయించినప్పుడు 82 శాతం ఉన్న హిందువులకు కూడా జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి హిందువుల పండుగలను ఎలాంటి ఆంక్షలు లేకుండా అంగరంగ వైభవంగా జరుపుకునే అవకాశం కల్పించాలని హిందూ ఆలయాలకు విరాళాల రూపంలో వచ్చే నిధులను దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తీసుకున్నట్లే మసీదులు చర్చిల ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా ప్రభుత్వ ఖజానాలో చేర్చుకోవాలని లేదంటే హిందూ దేవాలయాలపై ప్రభుత్వ యాజమాయిషి లేకుండా హిందూ పీఠాధిపతులకు లేదా మఠాధిపతులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిండేరు భానుప్రియ బిజెపి జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు అంజలి జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి,పిండేరు శ్రవణ్ కుమార్,సింగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే అరేకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బలరాం యాదవ్...

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి:** పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ అరేకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలరాం యాదవ్ తో సన్నీ యాదవ్ ఆయనను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని బలరాం యాదవ్ ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే అరేకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిరియాల ప్రీతమ్, మిరియాల రాఘవరావు

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** పీ ఏ సీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా, మిరియాల ప్రీతమ్, మిరియాల రాఘవరావు లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే అరేకపూడి గాంధీని సత్కరించి, పండ్లు పంపిణీ చేసిన బలరాం యాదవ్

**క్రైమ్ మిర్రర్ కొండాపూర్ :** మన ప్రియతమ నాయకులు, పీ ఏ సీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ అరేకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరాం యాదవ్ ఆయనను కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గారిపై ఉన్న అభిమానంతో బలరాం యాదవ్ కొండాపూర్ ఏరియా ప్రభుత్వ హాస్పటల్ లో పేదలకు, ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజమోహన్ రావు, నాగరాజు, రేపల్లె అశోక్, మాధవ్, వెంకటయ్య, ప్రేమ్ సాయి చరణ్, మల్లికార్జున్, రవితేజ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే అరేకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పలపాటి శ్రీకాంత్.

**క్రైమ్ మిర్రర్ మియాపూర్:** పీ ఏ సీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా, వివేకానంద నగర్‌లోని ఆయన నివాసంలో జరిగిన వేడుకల్లో మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి గార్లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్, మాధవరం గోపాల్ రావు, రాజు గౌడ్, శ్రీనివాస్, మియాపూర్ డివిజన్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా బండారు శ్రీనివాస్ కురుమ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** కురుమ యువ చైతన్య సమితి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జిగా మునుగోడు గ్రామపంచాయతీ రామక్రిష్ణాపురం కు చెందిన బండారు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం నల్లగొండ జిల్లా కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షులు బండారు శంకర్ కురుమ అధికారికంగా మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా బండారు శ్రీనివాస్ కురుమకు నియామక పత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో కేవైసిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ,ఉపాధ్యక్షులు మందుల సత్యం కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే రవి కురుమ,కోశాధికారి రావుల ఐలయ్య కురుమ,జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బిజెపి లేబర్ సెల్ మునుగోడు నియోజకవర్గ మండల కన్వీనర్ల నియామకం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** భారతీయ జనతా పార్టీ (బిజెపి) లేబర్ సెల్ మునుగోడు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు నూతన కన్వీనర్లను నియమించినట్లు బిజెపి లేబర్ సెల్ నల్గొండ జిల్లా కో-కన్వీనర్ మాడగోని నరేందర్ గౌడ్ తెలిపారు. బి.జె.పి లేబర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అండె శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి అనుమతితో మరియు బి.జె.పి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆదేశాల మేరకు, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు పెతరాజు సిద్ధు అనుమతితో ఈ క్రింది వారిని వివిధ మండలాల కన్వీనర్లుగా నియమించడం జరిగింది. నూతనంగా నియమితులైన మండల కన్వీనర్ల వివరాలు: మునుగోడు: పొలె వెంకటేశ్వర్లు సంస్థాన్ నారాయణపురం: వంటల మల్లేష్ యాదవ్ గట్టుప్పల: ఏగిళ్ల శంకర్ మర్రిగూడెం: మంగ యాదయ్య నాంపల్లి: మేకల శ్రీకాంత్ చండూర్ టౌన్: చనగాని శేఖర్ చండూర్ రూరల్: ఉంగరాల విజయ్ చౌటుప్పల్ టౌన్: కాంగిపురం మల్లయ్య చౌటుప్పల్ రూరల్: నందగిరి రమేష్ ఈ సందర్భంగా నూతన కన్వీనర్లు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ శ్రేణులకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సంక్షేమానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# యువత స్వయంకృషి తో ఎదగాలి

### ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):** చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు స్వయంకృషితో ఎదిగి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. కడ్తాల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్నేహ చికెన్ సెంటర్, అదేవిధంగా మక్తమాదారం గేటు వద్ద జనరల్ స్టోర్ ను గంప వెంకటేష్ గుప్తా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. నిరుద్యోగులు స్వయంకృషితో, పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని అన్నారు. చిన్న వ్యాపారాలే రేపు పెద్ద సంస్థలుగా ఎదుగుతాయని, యువత ఆ దిశగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్, నరసింహ గౌడ్, ఉప సర్పంచ్ లు శ్రీనివాస్ గౌడ్, పాండు నాయక్, ఆమనగల్లు కౌన్సిలర్ ఎనుమల రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, మాజీ ఎంపిటిసి చంద్రమౌళి, నాయకులు జహంగీర్ అలీ, మాజీ వార్డు సభ్యులు హెచ్ ఆర్ మహేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు అంజి, రాములు యాదవ్, భీమ్లా నాయక్, శ్రీకాంత్ యాదవ్, జగదీష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, గొర్ల వంశీ, కిరణ్ గౌడ్, శేఖర్ గౌడ్, సుదర్శన్ యాదవ్, తిరుపతిరెడ్డి, సాయిబాబా చారి, రాయకంటి, సురేష్, గూడూరు జంగారెడ్డి, గూడూరు శేఖర్ రెడ్డి, రాములు గౌడ్, యాదయ్య గౌడ్, బాల్ రాజ్ , చెన్నకేశవ, అండే కార్ రమేష్, బాలకృష్ణ, వెంకటేష్ స్థానిక నాయకులు, వ్యాపారస్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

### ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తా : పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** గాంధీభవన్‌లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి వేదమంత్రోచ్ఛారణలు, పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ బాధ్యతల స్వీకార కార్యక్రమానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటానికి పారిజాత నర్సింహారెడ్డి నాయకత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు హనుమంత్ రావు, చల్లా నర్సింహారెడ్డి, పట్నం సునీత మహేందర్ రెడ్డి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, సరితా తిరుపతయ్య, చరణ్ కౌశిక్ యాదవ్, రఘునాథ్ యాదవ్, కాల్వ సుజాత, సామ రామ్మోహన్ రెడ్డి, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నూతన అధ్యక్షురాలిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా : బోయపల్లి రాఘువేందర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్ 57వడివిజన్ అల్మాస్ గూడ, విశాఖ నగర్ ఫేజ్--3 కాలనీలోని రోడ్డు నంబర్--6లో సీసీ రోడ్డు నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, మెయిన్ రోడ్డు సమస్యను పరిష్కరించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతూ కాలనీ వాసులు ఏఐసీసీ--విచార్ విభాగ్ కో--ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రోడ్డు నంబర్ 6లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు, మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చేయాలని కోరారు. అలాగే మెయిన్ రోడ్డుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి, కాలనీ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలనీ వాసుల సమస్యలను సావధానంగా విన్న బోయపల్లి రాఘవేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు వివరించి, వీలైనంత త్వరగా పరిష్కారం లభించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధి గోలి రంజిత్ రెడ్డితో పాటు శశిధర్ రెడ్డి, రూపా చారి, రమేష్ ముదిరాజ్, హనుమంత్, నరసింహ, సత్యం, రుక్మా రెడ్డి, అశోక్, మురళి, భరత్, సంతోష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్మిక విభాగం మండల కన్వీనర్‌గా రమేష్



**క్రైమ్ మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో :** బీజేపీ కార్మిక విభాగం చౌటుప్పల్ మండల కన్వీనర్‌గా రెడ్డిబావి గ్రామానికి చెందిన నందగిరి రమేష్ గౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్ధు ఈ నియామకాన్ని చేపట్టారు. మునుగోడు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అనుమతితో జిల్లా కో-కన్వీనర్ మాధగోని నరేందర్ గౌడ్ నియామక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా నందగిరి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, బీజేపీ కార్మిక విభాగం బలోపేతానికి శ్రమిస్తానని పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం.

**ఎన్నిసార్లు చెప్పినా వాళ్ల తీరు మారడం లేదు.**

**తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు-దొడ్ల వెంకట్**

**క్రైమ్ మిర్రర్, సదాశివపేట:-** పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అధ్యక్షుడు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ.. సదాశివపేట పట్టణంలో ఎన్నో సమస్యలున్న మున్సిపల్ కమిషనర్ కి అధికారులకు ఎన్నిసార్లు వివరించిన సమస్య పరిష్కారం దిశ ఆలోచన చేయడం లేదు. ఇక్కడి సమస్యలు అక్కడే వదిలేస్తున్నారు. పట్టణంలో చాలా చోట్ల పరిసరాలు మురికిమయంగా మారిపోయాయి, అదేవిధంగా నీటి సమస్యతో పట్టణ ప్రజలు అనేక విధాలుగా బాధపడుతున్న మరమ్మత్తులకు నోచుకోని బోరు మోటర్లు ఎన్ని ఉన్నాయి? వాటి గురించి ఎన్నిసార్లు అధికారులకు వివరించిన దున్నపోతు మీద వాన పడ్డట్టు వాళ్ల తీరు మారడం లేదు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా మున్సిపల్ అధికారులను మార్చి కొత్త అధికారులను సదాశివపేట పట్టణానికి పంపాలని ఈ అధికారుల వల్ల పట్టణం 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# రంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా పారిజాత నర్సింహారెడ్డి బాధ్యతల స్వీకరణ

**గాంధీభవన్‌లో వేదమంత్రాల మధ్య ఘనంగా పదవీ బాధ్యతల స్వీకరణ**

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ --- జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచన**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా: డీసీసీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గురువారం గాంధీభవన్‌లోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. వేదమంత్రోచ్చారణలు, పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటానికి పారిజాత నర్సింహారెడ్డి నాయకత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అగ్రనాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత వి. హనుమంతరావు,చల్లా నర్సింహారెడ్డి, పట్నం సునీత మహేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, సరితా తిరుపతయ్య, చరణ్ కౌశిక్ యాదవ్, రఘునాథ్ యాదవ్, కాల్వ సుజాత, సామ రామ్మోహన్ రెడ్డి తదితర నేతలు, జిల్లా ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని నూతన అధ్యక్షురాలిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# మాధాపూర్ లో యువతి అనుమానాస్పద మృతి

**క్రైమ్ మిర్రర్ మాధాపూర్:** మాధాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దిక్ నగర్‌లో 22 ఏళ్ల యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ఎస్. ఐ. శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు ఉషారాణి దల్ (22), ఒడిశా రాష్ట్రం మయూర్భంజ్ జిల్లా బిసోయ్ గ్రామానికి చెందినది. సుమారు రెండేళ్ల క్రితం జీవనోపాధి కోసం అక్క రూపావతి దల్‌తో కలిసి హైదరాబాద్‌కు వచ్చి, సిద్దిక్ నగర్‌లో నివాసం ఉంటోంది. ఉషారాణి గచ్చిబౌలి అంజయ్య నగర్ డి-మార్ట్‌లో క్యాషియర్‌గా పనిచేస్తుండగా, ఆమె అక్క కొండాపూర్ రత్నదీప్ సూపర్ మార్కెట్‌లో పనిచేస్తోంది. ఈ నెల 14న సాయంత్రం 4.45 గంటల సమయంలో రూపావతి ఇంటికి చేరుకోగా, గది తలుపులు లోపల నుంచి మూసి ఉన్నాయి.



కిటికీలో నుంచి చూడగా ఉషారాణి గదిలో విగతజీవిగా కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, మాధాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తలుపులు తెరిచి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. మృతురాలి అక్క ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మందమర్రిలో ఘనంగా ఫ్యామిలీ డే వేడుకలు, బతుకమ్మ సంబరాలు

**మందమర్రి టౌన్ అక్టోబర్ 15 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియాలోని సిఈఆర్ క్లబ్ ప్రాంగణంలో మంగళవారం 'ఫ్యామిలీ డే' పవిత్రమైన తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల ప్రతీక అయిన 'బతుకమ్మ సంబరాలు' ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్,సింగరేణి సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు.సంప్రదాయాలకు అద్దం పట్టేలా బతుకమ్మలను పేర్చిన ఉత్తమ బతుకమ్మల'కు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అలాగే వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు చక్కటి బహుమతులను వారు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి లోని ఉద్యోగులు, వారి సతీమణులు, పిల్లలు, స్థానిక ప్రజలందరూ ఒకే వేదికపైకి వచ్చి ఈ ఫ్యామిలీ డే,బతుకమ్మ సంబరాలను ఒకే కుటుంబంలా కలిసికట్టుగా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు.మహిళలందరూ ఒకచోట చేరి బతుకమ్మ ఆటపాటలతో ఈ ప్రాంగణాన్ని పరవశింప చేశారని అన్నారు.వృత్తి ఒత్తిడులను మరచి కుటుంబ సమేతంగా పండుగ వాతావరణంలో గడపడం సంతోషకరం అని పేర్కొన్నారు.అలాగే 2025-26 సంవత్సరానికి గాను సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహించిన వివిధ రకాల వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లను అందజేశామని తెలిపారు.ఆటల పోటీలు,గ్రూప్ డాన్సులు ఈ వేడుకలకు విచ్చేసిన మహిళలకు, దంపతులకు ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించామని అన్నారు. చిన్నారులు, మహిళలు వేసిన గ్రూప్ డాన్సులు విపరీతంగా ఆకట్టుకున్నాయని మహిళలందరూ నింగికి నిచ్చెనలు వేసే రీతిలో రంగురంగుల పువ్వులతో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ, ఆటపాటలతో ఈ వేడుకలను కన్నులపండువగా జరుపుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం, జి.ఎల్ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, సి ఎం ఓ ఏ సెక్రటరీ నరేష్, సీనియర్ పిఒ, సురేందర్ మరియు ఏరియా అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు,సేవా సమితి ప్రతినిధుల, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పద్మశాలి యువజన సంఘం భవనంలో ఇండోర్ స్పోర్ట్స్ భవనం ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేత**

**పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సురపల్లి గణేష్**



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో యువతను క్రీడలవైపు ప్రోత్సహించేందుకు, వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దేందుకు పద్మశాలి యువజన సంఘం భవనం మొదటి అంతస్తులో ఇండోర్ స్పోర్ట్స్ భవనాన్ని నిర్మించాలని యువజన సంఘం అధ్యక్షులు సురపల్లి గణేష్,గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి తో కలిసి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురపల్లి గణేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామ పద్మశాలి యువజన సంఘం భవన గ్రౌండ్ ఫ్లోర్ లో ఒక షట్టర్‌ను అద్దెకు ఇవ్వగా, మిగిలిన చిన్న షట్టర్‌ను సంఘం సమావేశాలు, కార్యకలాపాల కోసం ఉపయోగిస్తున్నామని తెలిపారు. అయితే స్థలం చాలా చిన్నదిగా ఉండటంతో సమావేశాలు నిర్వహించినప్పుడు సభ్యులందరూ కూర్చోవడానికి సరిపడా స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురువతున్నాయని వివరించారు.యువత దేశానికే కాక సమాజానికి ఎంతో విలువైన సంపద అని, వారిని సరైన మార్గంలో నడిపించి క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించడం ద్వారా మద్యపానం, ధూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంచవచ్చని పేర్కొన్నారు. మొదటి అంతస్తులో ఇండోర్ స్పోర్ట్స్ సౌకర్యం అందుబాటులోకి వస్తే మండలంలోని యువతకు క్రీడలలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో తమ ప్రతిభను ప్రదర్శించడానికి చక్కటి అవకాశం లభిస్తుందని తెలిపారు.గ్రామ యువత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, పద్మశాలి యువజన సంఘం భవనం మొదటి అంతస్తులో ఇండోర్ స్పోర్ట్స్ భవన నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేయించి, తగిన నిర్మాణ చర్యలు చేపట్టేలా సహకరరించాలని కోరారు.

# అన్నదానం మహా గొప్పదనం..

**పరమేశ్వర ఫ్లైయాష్ బ్రిక్స్ ఆధ్వర్యంలో 400 మందికి అన్నదానం**

**వెంకటాపూర్ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ**



**వెంకటాపూర్( రామప్ప), క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 15:** అన్నదానం మహా గొప్ప సేవ అని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప పుణ్యకార్యం మరొకటి లేదని వెంకటాపూర్ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వెంకటాపూర్ మండల కేంద్రంలో పరమేశ్వర ఫ్లైయాష్ బ్రిక్స్ అధినేత రామిడి శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో 400 మందికి అన్నదానం నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి మాట్లాడుతూ.. అన్నదానం చేయడం వల్ల ఆకలితో ఉన్నవారి కడుపు నింపడమే కాకుండా, సేవాభావం, మానవత్వం పెంపొందుతాయని అన్నారు. పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు పేదలకు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని సూచించారు. పరమేశ్వర ఫ్లైయాష్ బ్రిక్స్ ఆధ్వర్యంలో 400 మందికి అన్నదానం చేయడం అభినందనీయమని ఆమె కొనియాడారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా నిర్వాహకులు సేవాభావాన్ని చాటుకున్నారని కొనియాడారు. భక్తి, సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం భక్తుల్లో ఆనందాన్ని నింపిందనీ పేర్కొన్నారు.



# కార్మికుల ముఖాల్లో చిరునవ్వులే లక్ష్యం : సర్పంచ్ హసీనా

**- దసరా వేళ కొత్త దుస్తుల పంపిణీ**

**- గ్రామ పారిశుద్ధ్య సిబ్బందికి పండుగ కానుక అందించిన సర్పంచ్**

**- గ్రామ పరిశుభ్రతలో కార్మికుల సేవలు వెలకట్టలేనివి : సర్పంచ్**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** పండుగ వెలుగులు ప్రతి ఇంటా విరజిమ్మాలి.. ప్రతి ఒక్కరి ముఖంలో ఆనందం వెల్లివిరియాలనే ఆకాంక్షతో మహాదేవపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుక అందించింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్మికులకు విజయదశమి పండుగను పురస్కరించుకుని నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ శ్రీజా సంతోష్‌తో పాటు పాలకవర్గ సభ్యులు కార్మికులకు కొత్త దుస్తులను అందజేశారు. పండుగ వేళ కార్మికుల కుటుంబాల్లోనూ ఆనందం వెల్లివిరియాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

**కార్మికుల సేవలు వెలకట్టలేనివి**

ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఎండా, వానలను లెక్కచేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. కార్మికుల సేవలను గుర్తిస్తూ, పండుగ వేళ వారి ముఖాల్లో ఆనందం చూడాలనే ఉద్దేశంతో నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. గ్రామ ప్రజలతో పాటు పారిశుద్ధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యులు కూడా దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**పాలకవర్గ సభ్యుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజా సంతోష్, వార్డు సభ్యులు మహమ్మద్ బిన్ అలీ, మహమ్మద్ నయముద్దీన్, గడ్డం స్వామి, నల్లబుగ్గ సమయ్య, కొండపల్లి రాములు, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలి.

**మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.**

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** దుర్గమ్మ వారి కృప ప్రజలందరిపై ఉండాలని మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సంగెం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్, సబ్ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్ లు అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జవాజీ శాంతమ్మ,నాగభూషణం గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు గ్రామంలో ఐక్యత,సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,స్థానిక నాయకులు, యువకులు,ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

